భవనంపై నుంచి పడి కార్మికుడి మృతి

-ఇద్దరిపై కేసు నమోదు: సీఐ

ఘట్‌కేసర్, మార్చి 30, ప్రభాతవార్త: నిర్మాణంలో ఉన్న భవనంపై నుంచి కింద పడి ఓ కార్మికుడు మృతిచెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ సీఐ అశోక్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకార ం..ఘట్‌కేసర్ మండలం కొర్రెములలోని రాజరాజేశ్వరీ వెంచర్‌లో సెంట్రింగ్ పనులు చేస్తుండగా రమేశ్ అనే కార్మికుడు బుధవారం సాయంత్రం 6 గంటలకు ఐదవ అంతస్థుపై నుంచి కింద పడి తీవ్ర గాయాలు కావడంతో మేడిపల్లిలోని శ్రీకర్ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి మృతిచెందాడని నిర్ధారించారు. మృతుడు చింతకింద రమేశ్ హస్తీనాపూర్ బిఎన్ రెడ్డి నగర్‌కు చెందిన వాడు కాగా గత 15 సంవత్సరాలుగా సెంట్రింగ్ పని చేస్తున్నాడు. భవన నిర్మాణ పనుల్లో కార్మికుల కోసం సెఫ్టీ పద్ధతులు పాటించగా నిర్లక్ష్యం చేయడంతోనే రమేశ్ కిందపడి మృతిచెందాడని మృతుని సోదరుడు చింతకింది బిక్షమయ్య ఇచ్చిన ఫిర్యాదుతో భవన నిర్మాణ దారులు వెంకటేశ్వర్లు, సెంట్రింగ్ చేయిస్తున్న జంగ్లి వెంకటేశంలపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ తెలిపారు.

షాద్‌నగర్‌లో శ్రీరాముని శోభాయాత్ర

అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

జిల్లాలోని లక్ష్మాపూర్‌లో ఉన్న శ్రీరాములగుట్టలో జరిగిన శ్రీసీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తజనం

శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

-భక్తిపాటలతో మారుమోగిన ఆలయాలు
-కన్నులపండువగా సీతారాముల కళ్యాణం
-భారీగా తరలివచ్చిన భక్తులు

స్వామివారికి పట్టువస్త్రాలు తీసుకొస్తున్న దృశ్యం

శ్రీరామ నవమి వేడుకల్లో రంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ పుష్పలత దంపతులు

సీతారాముల కల్యాణోత్సవం జరిపిస్తున్న అనంత పద్మనాభ స్వామి ఆలయ అర్చకులు

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో

మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చి 30, ప్రభాతవార్త : మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగ ఘనంగా జరిగాయి. శ్రీరామనవమిని జిల్లా ప్రజలు కన్నులపండుగగా ఘనంగ జరుపుకున్నారు. జిల్లాలోని వైష్ణవ,శైవ ఆలయాలు అన్ని కూడ భక్తి పాటలతో, భక్తిపారవశ్యంతో, భక్తులతో కిటకిటలాడాయి. భద్రాచలం శ్రీసీతారాముల కల్యాణోత్సవాన్ని ఆదర్శంగా తీసుకుని జిల్లా వ్యాప్తంగ రామాలయాల్లో, హనుమాన్ దేవాలయాల్లో, శివాలయాల్లో, శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాల్లో శ్రీరామనవమిని పురస్కరించుకుని శ్రీసీతారాముల కల్యాణోత్సవాలను ఘనంగ నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు వెళ్లి శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకోవటం జరిగింది. భద్రాచలంలో కల్యాణోత్సవం ప్రారంభమైన తరువాతనే జిల్లాలోని పలు ఆలయాల్లో ఉదయం 11.30గంటల తరువాత శ్రీసీతారాముల కల్యాణోత్సవాలు ఆరంభించారు. కల్యాణోత్సవాల తరువాత ఆలయ ప్రాంగణాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది. ఆలయాల్లో జరిగిన శ్రీసీతారాముల కల్యాణోత్సవాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, గ్రామాల పెద్దలు, భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనటం జరిగింది. జిల్లాలోని మేడ్చల్, మల్కాజ్‌గిరి, ఉప్పల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి నియోజకవర్గాల్లోని పలు ఆలయాల్లో అదే విధంగ మేడ్చల్ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో, మున్సిపాల్టీలో, మున్సిపల్ కార్పోరేషన్ల పరిధిలోని వివిధ గ్రామాలు, వార్డులలో శ్రీరామనవమి సందర్భంగ ఆలయాలను ముస్తాబు చేసి సాంప్రదాయబద్ధంగ పచ్చటి తోరణాలు, పచ్చటి పందిళ్లను వేసి శ్రీసీతారాముల కల్యాణోత్సవాలను ఘనంగ నిర్వహించటం జరిగింది.

రంగారెడ్డి జిల్లాలో

కడ్తాల్, మార్చి 30 ప్రభాతవార్త : కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలో శ్రీ మైసమ్మ దేవత శివరామాలయాల్లో కొలువైయున్న శ్రీ కోదండరామ స్వామి వారి కళ్యాణోత్సవం భక్తుల, శ్రీరామ నామస్మరణ మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిఏటా శ్రీరామ నవమిని పురస్కరించుకుని నిర్వహించే సీతారాముల కళ్యాణోత్సవం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య, భక్తజనుల శ్రీరామనామ జపం మధ్య అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ వేడుకల్లో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పాల్గొన్నారు. శివాలయ,రామాలయాల్లో కళ్యాణోత్సవం కోసం ఏర్పాటు చేసిన మండప వేదిక, చలువ పందిళ్లు, పచ్చటి మామిడి తోరణాలతో, తమల పత్ర పుష్పాలతో చూడముచ్చటగా కడు రమణీయంగా ఆలయాన్ని అలంకరించారు. కళ్యాణోత్సవానికై తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖవారు పంపించిన ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలకు మైసిగండి మైసమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, దేవాదాయశాఖ అధికారుల ఆధ్వర్యంలో పట్టువస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను మైసమ్మ ఆలయం నుండి ఆలయం వరకు ఊరేగింపుగా బ్యాండ్ మేళాలు, మంగళవాయిద్యాల చప్పుళ్ల నడుమ రామాలయంలోని కళ్యాణవేదిక వద్దకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారిని పట్టు వస్త్రాలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం వేద పండితులు మురళీధర్‌శర్మ, అమూల్యపతి, భానుప్రకాష్‌శర్మ, నాగేంద్రశర్మ, యాదగిరిస్వామి, వేద మంత్రోచ్చరణాల మధ్య శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకను భక్తుల జనుల శ్రీరామనామ జపంమధ్య కడు రమణీయంగా వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని భక్తులు వేలాది సంఖ్యలో హాజరై శ్రీ సీతారామ చంద్రస్వాముల కళ్యాణ వేడుకను తిలకించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మంచినీటి వసతితో పాటు భోజన వసతి ఏర్పాటు చేశారు. కళ్యాణ వేడుకల్లో వాయిద్యకారులు వినిపించిన బంగారు బమ్మ రావేమే... పందిట్లో పెళ్లి జరిగేనే ...పిడికిట తలంబ్రాల పెళ్లికూతురు సంగీత గీతాలు భక్తులను భక్తి పారవశ్యంతో మునిగేలా మంత్రముగ్ధులను చేశాయి. కళ్యాణోత్సవ వేడుకలకు హాజరైన ఎంపిపి కమ్లిమోత్యనాయక్, జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్, సింగిల్‌విండో ఛైర్మన్ వెంకటేష్‌గుప్త, సర్పంచ్ తులసీ రాంనాయక్, తహసిల్దార్ జ్యోతి, ఆలయ ఈఓ స్నేహలత, ఫౌండర్ ట్రస్టీ శిరోలీ, పిసిసి సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, రామావత్ భాస్కర్‌నాయక్, అరుణ్ కుమార్, ఆలయ అర్చక సిబ్బంది చంద్రయ్య,యాదగిరి, దేవేందర్, కృష్ణ, శ్రీనివాస్,రమాదేవి, బొడ్యనాయక్, వెంకటేష్, రాములు,రామకృష్ణ, శ్రీనివాస్, పాండు, మోత్య, రెడ్యనాయక్,రంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ కమిషర్ బి. కృష్ణ, పుష్పలత దంపతులు, ఎంపిపి ఆనంద్‌కుమార్, బిక్యనాయక్,జోహార్‌లాల్ నాయక్,శ్రీరాములుగౌడ్, కిషన్,ప్రధాన అర్చకులు మదరం యాదగిరి ఉన్నారు.

వికారాబాద్ జిల్లాలో

వికారాబాద్, మార్చి 30, ప్రభాతవార్త: రామ నామం చెబితే చాలు సకల పాపాలు పోతాయంటారు. అలాంటిది వాడవాడల శ్రీ రామ నామంతో మారుమ్రోగింది. ఎటు చూసిన భక్తజనం సీతారాముల కల్యాణోత్సవానికి తరలివచ్చారు. రామాలయాలు, హనుమద్ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. గురువారం శ్రీరామ నవమి సందర్భంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ రామ మందిరం, అనంతగిరిలోని శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయంలో సీతారాముల కల్యాణోత్సవం ఆలయ అర్చకులు కన్నుల పండుగగా జరిపించారు. సీతారాముల కల్యాణోత్సవాన్ని వీక్షించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడి పెళ్లి మోహత్సవమైనందున వచ్చిన భక్తులందరు సీతా దేవియే వారి ఆడపడుచుగా భావించి రామయ్యకు కన్యాదానం చేసి తరించారు. చివరకు రామయ్యకు సీతమ్మను అప్పగింతలు చేశాక..ఆ జగద్ రక్షకులైన సీతారాముల దివ్య దర్శనాన్ని భక్తులు చేసుకున్నారు. తదనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి తిరిగి ఇళ్లకు పయనమయ్యారు. సీతారాముల కల్యాణోత్సవం జిల్లా కేంద్రంతో మండలంలోని గొట్టిముక్కుల రామాలయంలో, సిద్దులూ రు హనుమాన్ దేవాలయంలో వైభవంగా జరిపించారు.

చేవెళ్ళ మినీస్టేడియం పనులను త్వరగా పూర్తి చేయాలి

-చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజీత్‌రెడ్డి

చేవెళ్ల, మార్చి, 29, ప్రభాతవార్త

చేవెళ్ల మినిస్టేడియం పనులను త్వరగా పూర్తి చేయాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజీత్‌రెడ్డి సంబందిత అధికారులను ఆదేశించారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని మిసి స్టేడియం పనులను, బస్ స్టాండ్ పనులను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి పరిశిలించారు. అసంతృపుర్తిగా ఉన్న మిసిస్టేడియం పనులను ఎంపి రంజీత్‌రెడ్డి సొంత నిధులతో చేపిస్తున్న పనులను పరిశీంచారు. ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజీత్‌రెడ్డి మాట్లాడుతూ స్థానిక ప్రజలకు ఉపయోగపడేవిధంగా పనులను చేపిస్తామన్నారు. చేవెళ్ల ప్రాంత ప్రజలకు క్రీడలకు, వాకింగ్‌కు అనుకూలంగా ఉండే విధంగా పనులకు నిధలును అందజేస్తున్నామన్నారు. బస్‌స్టాండ్ పనులకు కూడ త్వరగా ప్రారంభిస్తామన్నారు. బస్‌స్టాండ్ పనులు ఏవిధంగా చేస్తే అనుకూలంగా ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. బస్‌స్టాండ్‌లోపలికి రావడం,పోవడం వంటి ఎంట్రన్స్‌లను పరిశీలించారు. ప్రజల సౌకర్యం కోసం నూతనంగా బస్ స్టాండ్‌ను నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపిపి మల్గారి విజలయలక్ష్మి, జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ, మల్కాపూర్ ఎంపిటిసి, మండల ఎంపిటిసి ఫోరం అద్యక్షుడు బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి,సీనియర్ నాయకులు రమణారెడ్డి, మర్పిల్లి క్రిష్ణారెడ్డి,పోట్ట దయాకర్, రవీకాంత్‌రెడ్డి,గిరిధర్‌రెడ్డి, మాసన్నగారి మాణిక్యరెడ్డి,అత్తెల్లి రాఘవేందర్‌రెడ్డి, క్రిష్ణా, బేగరి నర్సింలు, మాణిర్యం తదితరులు పాల్గొన్నారు.

మామిడిపల్లిలో హోంమంత్రికి ఘనస్వాగతం

మామిడిపల్లిలో జరిగిన రాములోరి కల్యాణోత్సవంలో పాల్గొన్న హోం శాఖ మంత్రి మహమూద్ అలీ

నందిగామ మార్చి30,ప్రభాతవార్త :

శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా నందిగామ మండలం మామిడిపల్లి గ్రామంలో ఉన్న శ్రీరామచంద్రస్వామి దేవాలయానికి వచ్చిన రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీకి మండల బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు.తమ అభిమాన నేత,హోం మంత్రి మామిడి పల్లికి చెరుకోగానే రంగారెడ్డి జిల్లా జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ కేశంపేట ఎంపిపి వై.రవిందర్ యాదవ్‌లు పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు.ఆలయ పూజారులు పూర్ణ కుంభంతో స్వాగతించారు.అనంతరం రాములోరి కల్యాణ వేడుకలో పాల్గొన్ని వెళ్లారు.ఈ వేడుకల్లో మంత్రి వెంట నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి, షాద్ నగర్ ఎఎంసి చైర్మన్ నారాయణ రెడ్డి,కాట్న శ్రీశైలం, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించాలంటూ ధర్నా

కొడంగల్‌లో ధర్నాలో పాల్గొన్న యువజన కాంగ్రేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు

కొడంగల్,మార్చి 30ప్రభాతవార్త

కొడంగల్ నియోజవర్గ కేంద్రంలోని 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలతో పాటు వైద్యులను నియమించాలని డిమాండ్ చేస్తు యువజన కాంగ్రేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు అద్వర్యంలో ఆసుపత్రి ముందు గల మహబుబ్‌నగర్-తాండూర్ జాతీయ రహదారిపై గురువారం భైఠాయించి ధర్నా,రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నియోజకవర్గంలో ఎలాంటి ప్రమాదాల్లో చనిపోయిన పోస్టుమార్టం చేసేందుకు కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావాల్సిందేనని అన్నారు. గురువారం గాంధీనగర్ కాలనీకి చెందిన గుర్రల వెంకటప్ప మృతి చెందితే పోసుమార్టంకు గది లేదంటూ తాండూర్ జిల్లా ఆసుపత్రికి తరలించమని తెలుపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.పేరుకే పెద్దాసుపత్రిగా కొనసాగుతున్నా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండరని,మరోపక్క 50 పడకల ఆసుపత్రిలో పోస్టుమార్టం గది ఎందుకు నిర్మాణపు పనులు పూర్తి కావడం లేదని అన్నారు.ధర్నా విషయం తెలుసుకున్న ఎస్సై రవిగౌడ్ సిబ్బందితో అక్కడికి చేరుకొని ప్రభుత్వ వైద్యులతో మాట్లాడడంతో వారు శాంతించారు.ప్రస్తుతం నిర్మాణం చేస్తున్న మార్చురి గది 15 రోజుల్లో పూర్తి చేసి వైద్యులను నియమించేలా చర్యలు తీసుకోవాలని కృష్ణంరాజు డిమాండ్ చేశారు.లేని పక్షంలో యువజన కాంగ్రేస్ అద్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

కాగా చనిపోయిన వ్యక్తికి కొడంగల్‌లోనే పోస్టు మార్టం నిర్వహించాలని పట్టుబట్టడంతో గది ప్రమాదకరంగా ఉన్నా పాత మార్చురి గదిలోనే వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు.కార్యక్రమంలో ఏర్పలు వెంకటయ్య,నర్సిములు,పకీరప్ప,అంజి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను తొలగించేందుకు ప్రత్యేక నిధులు కేటాయింపు

-మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

శంకర్‌పల్లి, మార్చి 30, ప్రభాతవార్త : సీఎం కేసీఆర్ గ్రామీణ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను తొలగించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని రోడ్ల భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. గురువారం టంగుటూర్ మోకిల మధ్యలో ఉన్న మూసి వాగుపై బ్రిడ్జి నిర్మించేందుకు రూ.12కోట్ల90లక్షల పనులకు ఎంపీ రంజిత్‌రెడ్డి,జడ్పీచైర్‌పర్సన్ అనితారెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యలతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం టంగుటూర్ గ్రామంలో ఉన్న మన ఊరు-మనబడి కార్యక్రమంలో పాల్గొని పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... .తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రతి గ్రామానికి రోడ్లు గ్రామాల్లో నెలకొన్న డ్రైనేజ్ పనులకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి పాటుపడుతున్నాడని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశానికి ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలుస్తున్నాడని కొనియాడారు. భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపోర్లుతున్నప్పుడు రైతులు ఇబ్బందులు పడకుండా ఇలాంటి బ్రిడ్జిలు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతుబీమా లాంటి పథకాలను ప్రవేశపెట్టి రైతులకు అండగా నిలుస్తున్నారన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, వితంతు పింఛన్లు ఇలాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆడపడుచులకు అండగా ఉంటున్నాడన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ గోవిందమ్మగోపాల్‌రెడ్డి, సొసైటి చైర్మెన్ బద్దం శశిదర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ పాపారావు, సర్పంచ్ గోపాల్, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, రాఘవేందర్‌రెడ్డి ఉన్నారు.

మూసివాగుపై బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి, జడ్పీచైర్‌పర్సన్, ఎమ్మెల్యే

ఆమనగల్లులో మంత్రి కెటిఆర్ పర్యటనను అడ్డుకుంటాం

-జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి

ఆమనగల్లు, మార్చి30, ప్రభాతవార్త: సాకిబండతండా సమీపంలో నిర్వహిస్తున్న మైనింగ్‌ను నిరసిస్తూ ఏప్రిల్3న ఆమనగల్లుకు రానున్న రాష్ట్ర ఐటీ, మున్సిపాలిటీశాఖ మంత్రి కెటిఆర్ పర్యటనను భారతీయ జనతా పార్టీ అడ్డుకుంటుందని జాతీయ ఓబిసి కమీషన్ మాజీ సభ్యుడు, బిజేపి రాష్ట్ర సీనియర్ నాయకులు తల్లోజు ఆచారి తెలిపారు. కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ అండదండలతోనే మైనింగ్ నిర్వహణ కొనసాగుతుందని, ప్రజలు వ్యతిరేకిస్తూ ఆంధోళనలు చేపడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం ఆమనగల్లు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్యలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈసంధర్భంగా ఆచారి మాట్లాడుతూ పంట పొలాల సమీపంలో మైనింగ్ కంపెనీలు ఏర్పాటు చేయడం సబబుకాదని, రైతాంగానికి ఇది తీరని అన్యాయం జరగనున్నదని ఆచారి ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఆకుతోటపల్లి గ్రామంలో రానున్న మరో రెండు మైనింగ్ కంపెనీలతో సమీప గ్రామాలు, పంట పొలాల రూపరేఖలు మారిపోనున్నాయని వీటిని బిజేపి తీవ్రంగా ఖండిస్తుందని చెప్పారు. కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఆమనగల్లు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు మరోసారి కుట్రలు పన్నుతున్నారని ఆచారి విమర్శించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ ఆమనగల్లు మున్సిపాలిటీపై సవతి తల్లి ప్రేమ చూపుతూ ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీకి టియుఎఫ్ఐడిసి 15కోట్లను అప్పుగా ఇచ్చిందని, దీనిని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఉద్దేశపూర్వకంగా ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారని, తన నియోజకవర్గ నిధుల నుండి ఆమనగల్లు మున్సిపాలిటీకి ఇచ్చింది ఇప్పటికీ ఏమిలేదని, ఆయన చేసిన అభివృద్ధి శూన్యమని ఆచారి ఆరోపించారు. కేంద్రం మంజూరు చేసిన నిధులతోనే ఆమనగల్లు మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వీటిని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ తప్పుదోవ పట్టించడానికి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. సంబంధంలేని విషయాలను కూడా ఎమ్మెల్యే రాజకీయం చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. గడిచిన నాల్గున్నర సంవత్సరాలుగా ఆమనగల్లుకు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ చేసిందేమి లేదని ఆరోపించారు. ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చని అసమర్థత ఎమ్మెల్యేగా జైపాల్‌యాదవ్‌ను ఆచారి విమర్శించారు. సిసి రోడ్ల నిర్మాణాలకు శిలాఫలకం వేసి ఏళ్ళు గడుస్తున్నా నేటికి పనులు ప్రారంభానికి నోచుకోలేకపోతున్నాయని ఆచారి ఆరోపించారు. సాకిబండతండా మైనింగ్ నిర్వహణ, ఎమ్మెల్యే తప్పుడు ప్రచారాలను ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మంత్రి కెటిఆర్ పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు.

కార్యక్రమంలో బిజేపి నాయకులు తల్లోజు వెంకటయ్య, చెక్కాల లక్ష్మణ్, గోరటి నర్సింహ్మ, చెన్నకేశవులు, మేడిశెట్టి శ్రీధర్, కెకెశ్రీను, మామి డిశెట్టి రవి, గోరటి భరత్, పాష తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లులో విలేకరులతో మాట్లాడుతున్న జాతీయ ఓబిసి కమీషన్ మాజీ సభ్యుడు, బిజేపి రాష్ట్ర సీనియర్ నేత తల్లోజు ఆచారి

కళ్యాణం... కమనీయం

-భక్తులతో కిటకిటలాడిన అమ్మపల్లి దేవాలయం
-కళ్యాణానికి హాజరైన ఎంపి రంజిత్ రెడ్డి,జడ్పిచైర్మన్ అనిత రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,మాజీ ఎంపి విజయశాంతి

శంషాబాద్ మార్చి30,ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని అమ్మపల్లి దేవాలయంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది.స్వామి వారి కళ్యాన్ని తిలకించడానికి వేల సంఖ్యలో భక్తులు తరలిరావడంతో విశాలమైన అమ్మపల్లి దేవాలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.దాదాపు 80 నుండి 90 వేల మంది భక్తులు హాజరై ఉంటారని భావిస్తున్నారు.ఆదర్శ పురుషుడు శ్రీరాముని కళ్యాణం అమ్మపల్లి దేవాలయ కళ్యాణ మండలంలో ఎంతో ఆర్భాటంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కళ్యాణ వేడుకలు తిలకించడానికి వేలాది మంది భక్తులతో పాటు చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు గడ్డం రంజీత్ రెడ్డి,జిల్లా పరిషన్ చైర్మన్ అనితారెడ్డి ,రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,మాజీ ఎంపి సినినటీ బిజెపి రాష్ట్ర నాయకులు విజయశాంతి ,బిజెపి నాయకుడు బుక్క వేణు గోపాల్ తదితరులు కళ్యాణ వేడుకలకు హాజరయ్యారు.పేద పండితుల మంత్రోచ్చారణల మధ్యన సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణతో పాటు అన్నదానాన్ని చేశారు.జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ ముదిరాజ్ ,ఆలయ కమిటీ చైర్మన్ వినోద్ కుమార్ దేవాలయ కమిటీ సభ్యులు ఎస్ శ్రీనివాస్,నీరటి కృష్ణ,లావణ్య విశ్వనాథ్,నీరటి అశోక్, చంద్రశేఖర్,స్థానిక సర్పంచ్ సునిగంటి సిద్దులు ఎంపిటిసి గౌతమి అశోక్ ,ఉప సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్,గ్రామ ప్రముఖులు,నీరటి శేఖర్ ముదిరాజ్,పంచాయతీ సభ్యులు ఆలయ ఈవో రామ శర్మ,హీరే కార్ శివాజీ,తదితరులు పూజా కార్యక్రమాలను పర్యవేక్షించారు.గ్రామీణ వాతావరణాన్ని తలపించే విధంగా అంగడి దుకాణాలను చిన్నపిల్లలకు ఆట వస్తువులు విక్రయించే దుకాణాలతో పాటు ఆడుకోవడానికి ఆట సామాగ్రిని సమకూర్చారు.భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మంచి నీరు భోజన సదుపాయాలతో పాటు శంషాబాద్‌లోని ఆర్కాన్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

సీతారాముల కల్యాణంలో పాల్గొన్న అనితారెడ్డి,తదితరులు

సీతారాముల కల్యాణానికి హాజరై విజయశాంతి

కార్యకర్తల అత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్న దృశ్యం

నిధులు ఇవ్వకుండా అభివృద్ధిని అడ్డుకుంటున్నారు

ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

కొండపాక, మార్చి 30, ప్రభాతవార్త : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఇవ్వకుండా అడుపడుతు ఇక్కడ అభివృద్ధిని అడ్డుకుంటున్నాడని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి విమర్శించారు. గురువారం కొండపాక ఉమ్మడి మండలాల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల అత్మీయ సమ్మేళనం పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డితో కలిసి మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో రాష్ట్రనికి రావాల్సిన రూ॥ 2 లక్షల కొట్ల నష్టం వచ్చినప్పటికిని సీఎం కేసీఆర్ ఎ ఒక్క పథకాన్ని నిలిపివేయకుండా ధైర్యంలో ముందుకు తీసుకెళ్లరని తెలిపారు. ఇరత దేశాల్లో ఉన్న నల్ల డబ్బును తెస్తానని, ఎడాదికి 2 కోట్ల ఉద్యోగావకాశాలు కలిస్తానని చెప్పిన ప్రధాని మోడీ ఎన్నికల్లో ఇచ్చిన ఎ ఒక్క హామిని కుడా నేరవేర్యలేదని అవేదన వ్యక్తం చేశారు. ఎల్ఐసిలో రూ॥ 49 వేల కోట్ల పెట్టుబడి పెట్టి ంచి ప్రజలను మోసం చేశారని అరోపించారు. కార్యకర్తలందరం కలిసి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళుదామని పిలుపు నిచ్చారు. కుకునూరుపల్లిలో ఈ నెల 31న కార్యకర్తల అత్మీయ సమ్మెళన కార్యక్రమం ఉంటుందని, ఎప్రిల్ 2న కొండపాక, 3న మండలం కార్యకర్తల సమావేశం నిర్వహించటం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొల సద్దుగణ, మండల రైతు బందు సమితి కన్వీనర్ ర్యాగల్ల దుర్గయ్య, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు అరెపల్లి మహదేవ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలు చిట్టి మాధురి, వివిధగ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి స్థలం వితరణ

లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి విరాళం అందించిన భూమి

బెజ్జంకి, మార్చి 30, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి ఐలేని శ్రీనివాస్‌రెడ్డి రూ.50 లక్షల విలువ చేసే 30 గుంటల స్థలాన్ని వారి నానమ్మ తాతయ్యలు రామవ్వ, సీతారాంరెడ్డిల జ్ఞాపకార్థం విరాళంగా అలయ కమిటీ అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఐలేని శ్రీనివాస్‌రెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో అలయ కమిటీ చైర్మన్ బండారి రాములుగౌడ్, నాయకులు చంద్రయ్య, మల్లేశం, పోచయ్య, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం

కొమురవెల్లి, మార్చి 30, ప్రభాతవార్త : కొమురవెల్లి మండలంలోని రాసులాబాద్ ప్రాథమిక పాఠశాల మొదటి వార్షికోత్సవం బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సిద్దిపేట అడిషనల్ డీసీపీ అడ్మిన్ సందెపొగు మహేందర్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభ చూపాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని ఈ స్థాయికి వచ్చానని తెలిపారు. అంతకు ముందు చిన్నారులు అటపాటలతో చూపరులను ఎంతగానో అకట్టుకున్నారు. కార్యక్రమంలో ఎంపిపి తలారి కీర్తన కిషన్, జడ్పీటిసి సిద్దప్ప, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి కాయిత రాజేందర్‌రెడ్డి, సర్పంచ్ పచ్చిమడ్ల స్వామిగౌడ్, హెచ్ఎం హరీష్, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ సుదర్శన్, ఉప సర్పంచ్ సురేష్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అతిథులను ఘనంగా సన్మానించారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ప్రతి ఒక్కరూ హాజరుకావాలి

దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు మంకిడి స్వామి

అంబేద్కర్ విగ్రహావిష్కరణ కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

రాయపోల్, మార్చి 30 ప్రభాతవార్త : అంబేద్కర్ విగ్రహం ప్రతి గ్రామంలో ఉండాలని దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు మంకిడి స్వామి అన్నారు. గురువారం రాయపోల్ మండలం బేగంపేట గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నేడు జరిగే అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రజా యుద్ధనౌక గద్దర్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కొప్పు బాషా,దరువు ఎల్లన్న, డిబిఎఫ్ శంకర్, శ్రీరాములు తదితరులు విచ్చేస్తున్నారని వారు తెలిపారు. రాయపోల్ మండల ప్రజలు, అంబేద్కర్ వారసులు, బహుజన యువకులు, విద్యార్థి నాయకులు వేలాది మంది పెద్దసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షులు ప్రకాష్, యూత్ సభ్యులు స్వామి, ప్రశాంత్, భూపాల్, బందెల రాజు, నర్సింగరావు, శేఖర్, నరేష్, బాలకృష్ణ, సందీప్, సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నాచగిరి క్షేత్రాన్ని సందర్శించిన ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

వర్గల్, మార్చి 30 (ప్రభాతవార్త): శ్రీరామ నవమి సందర్భంగా నాచగిరి క్షేత్రంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం శ్రీ లక్ష్మీనృసింహ్మస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఆలయ కార్యనిర్వహణాధికారి కట్ట సుధాకర్‌రెడ్డి, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

బిఆర్ఎస్ బూత్ కమిటీల నియామకం

వర్గల్, మార్చి 30 (ప్రభాతవార్త): వర్గల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని 27 గ్రామపంచాయతీలలో బూత్ కమిటీల నియామకం జరిగినట్లు తెలిపారు. గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేసేందుకే బూత్ కమిటీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో సిఎం కెసిఆర్‌ను తిరిగి గెలిపించడానికి అహర్నిశలు కష్టపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతారమేష్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు జాలిగామ వెంకటేష్‌గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు యాదగిరిగౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నియామకపత్రం అందజేస్తున్న మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి

కనుల పండుగగా శ్రీరామనవమి వేడుకలు

-శామీర్‌పేట ఉమ్మడి మండలంలో ఘనంగా జరిగిన శ్రీసీతారాముల కల్యాణోత్సవాలు

అంతాయిపల్లి బిట్స్ కాలనీలో శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో జరిగిన శ్రీసీతారాముల కల్యాణోత్సవం కౌన్సిలర్ ఎస్.రజినివేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన దృశ్యం

శ్రీసీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న కౌన్సిలర్ రజిని వేణుగోపాల్‌రెడ్డి, నిర్వాహకుల, భక్తుల దృశ్యం

శామీర్‌పేట, మార్చి 30, ప్రభాతవార్త

శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల్లో శ్రీరామనవమి సందర్భంగ శ్రీసీతారాముల కల్యాణోత్సవ వేడుకలు ఘనంగా కన్నుల పండుగగా జరిగాయి. గురువారం శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాలతో పాటు తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని వివిధ గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు కన్నుల పండుగగా జరిగి ఆయా గ్రామాల్లో ఉన్న ఆలయాల్లో శ్రీసీతారామ చంద్రస్వామి కల్యాణోత్సవాలు ఘనంగ జరిగాయి. శ్రీరామనవమిని పురస్కరించుకుని ఆలయాల్లో పచ్చటి తోరణాలను, పచ్చటి పందిళ్లను వేసి కల్యాణ వేధికలు ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలతో అలంకరించి ముస్తాబు చేశారు. ఆలయాలు అన్ని కూడ కల్యాణోత్సవాలతో భక్తి పాటలతో మారుమోగాయి. శామీర్‌పేట ఉమ్మడి మండల పరిధిలోని దేవరయాంజాల్, పోతాయిపల్లి, శామీర్‌పేట, అలియాబాద్, తుర్కపల్లి, మూడుచింతలపల్లి, లక్ష్మాపూర్, ఉద్దెమర్రి గ్రామాల్లో ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి ఆలయాల్లో, అదే విధంగ తూంకుంట, శామీర్‌పేట, బొమ్మరాసిపేట్, మరి కొన్ని గ్రామాల్లోని శివాలయాల్లో శ్రీభవాని రామలింగేశ్వరస్వామిల ఆలయాల్లో, అంతాయిపల్లి (బిట్స్ కాలనీ), అలియాబాద్, శామీర్‌పేట, అనంతారం, నారాయణపూర్, కొల్తూర్, మజీద్‌పూర్,లాల్‌గడిమలక్‌పేట్ గ్రామాల్లోని శ్రీహనుమాన్ దేవాలయాల్లో, పొన్నాల్‌లోని శ్రీసాయిబాబా ఆలయంలో, శామీర్‌పేట వీరభద్రస్వామి ఆలయం వద్ద, బాబగూడ గ్రామపంచాయతీ ముందు ఆయా చోట్ల సాంప్రదాయబద్ధంగ భక్తి శ్రద్ధలతో ఆయా గ్రామాల్లో శ్రీసీతారాముల కల్యాణోత్సవాలను ఘనంగ కన్నుల పండుగగా నిర్వహించారు. కల్యాణోత్సవాల తరువాత భక్తులు భారీ సంఖ్యలో చేరుకుని శ్రీసీతారాములను దర్శించుకున్నారు. ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున వెళ్లి ముందుగా శ్రీస్వామి వారిని దర్శించుకుని ఆ తరువాత శ్రీసీతారామచంద్రస్వామిల కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఆ తరువాత ఆలయాల వద్ద భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించటంతో పెద్ద సంఖ్యలో భక్తజనం పాల్గొన్నారు. శ్రీరామనవమి సందర్భంగ భద్రాద్రిలో జరిగిన శ్రీసీతారాముల కల్యాణోత్సవం తరువాత వివిధ గ్రామాల్లో శ్రీసీతారాముల కల్యాణోత్సవాలను నిర్వహించారు. చాలా మంది భక్తులు టీవిల వద్ద ఉండి గురువా రం జరిగిన భద్రాచలం శ్రీసీతాముల వారి కల్యాణోత్సవాలను భక్తులు తిలకించారు.

రూ.90కోట్లతో సీతారాముల ఆలయం అభివృద్ధి

షాబాద్, మార్చి 30, ప్రభాతవార్త :

భార్యభర్తల దాంపత్యజీవితానికి సీతారాములు ఆదర్శప్రాయులని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. మండల పరిధిలోని సీతారాంపూర్ గ్రామంలో దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రీయల్ ఇఫ్రా స్ట్రాక్చర్ వారు ఆలయాభివృద్ధి కోసం రూ.90కోట్ల జమ చేసినట్లు తెలిపారు. మరో 30కోట్ల రూపాయాలు జామ చేస్తానన్నారు. ఈ రూపాయాలతో ఆలయ పున:నిర్మాణం చేపట్టి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయిస్తామన్నారు. శ్రీరామనవమి పురస్కరించుకుని మండల కేంద్రంతో పాటు సీతారాంపూర్, షాబాద్, తాళ్లపల్లి, హైతాబాద్, సర్దార్‌నగర్, కుమ్మరి గూడ, ముద్దెంగూడ, బోడంపహాడ్, మన్మరి తదితర గ్రామాల్లో చలువ పందిళ్లు, భాజాభజంత్రిల నడుమ శ్రీసీతారాముల కళ్యాణం గురువారం కన్నుల పండువగా జరిగింది. మధ్యాహ్నం 12గంటలకు పునర్వసు నక్షత్రం అభిజిత్ లగ్న సుముహర్తమున వేద పండితులు కళ్యాణం ఘనంగా నిర్వహించారు. సీతారాంపూర్ గ్రామంలో భక్తులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు. సీతారాంపూర్ శ్రీసీతారామచంద్రస్వామిని చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, నరేందర్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, సర్పంచ్ పాండురంగారెడ్డి, ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, ఉపసర్పంచ్ సందీప్, నాయకులు రమణారెడ్డి, మర్పల్లి క్రిష్ణారెడ్డి, యాదిరెడ్డి, జోగు వెంకటయ్య, వాసుదేవ్‌రెడ్డి, సీతారాంరెడ్డి, పాండు, రాజు, సురేష్, బాల కిష్టయ్య, నర్సింలు, సత్యం,ఈవో శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఇన్స్పెక్టర్ గురువయ్యగౌడ్ గట్టి బందోబస్తు నిర్వహించారు.



సీతారాంపూర్ గ్రామంలో స్వామివారి కళ్యాణానికి హాజరైన ఎంపీ

-సీతారాంపూర్‌లో గాలికి టెంట్ కూలి ఐదుగురికి గాయాలు....

సీతారాంపూర్ గ్రామంలో శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణానికి భారీ సంఖ్యలో భక్తులు వచ్చారు. మధ్యాహ్నం ఒక్కసారిగా గాలి దుమారం రావడంతో టెంట్ కూలి 5మంది భక్తులకు గాయాలయ్యాయి. వెంటనే ఇన్స్పెక్టర్ గురువయ్యగౌడ్, ఎస్సై మహేష్‌రెడ్డిలు వారిని పోలీస్ వాహనంలో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎంపి

శ్రీసీతారాముల కళ్యాణమహోత్సవంలో ఎంపి దంపతులు

దుబ్బాక, మార్చి 30, ప్రభాతవాత్త: ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి స్వగ్రామం పోతారంలో శ్రీసీతారాముని కళ్యాణమహోత్సవంలో భాగంగా ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి ఆయన సతీమణిలు కలసి శ్రీసీతారాముని కళ్యాణం నిర్వహించడంతో పాటుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే దుబ్బాక మండలపరిధిలో చీకోడ్, రామక్కపేట గ్రామాల్లో నిర్వహిస్తున్న శ్రీ సీతారాముని కళ్యాణ మహోత్సంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ శ్రీసీతారాముని ఆశీస్సులతో సిఎం కేసిఆర్ ఆయూరారోగ్యాలతో ఉండాలని కోరారు. సంక్షేమ పథకాల్లో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. దేవాలయాల అభివృద్ధికి కేసిఆర్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. దైవభక్తితో పాటు రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని యగ్నయాగాలు చేస్తూంది కేసిఆర్ అన్నారు. బాద్రాద్రిలో ప్రతి యేట శ్రీసీతారాముని కళ్యాణం అంగరంగవైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమం లో ఎంపిపి కొత్త పుష్పలతకిషన్‌రెడ్డి, జడ్పిటిసి కడతాల రవింధర్ రెడ్డి, గ్రామాల సర్పంచులు గడిల్ల జనార్ధన్‌రెడ్డి, తౌడ శ్రీనివాస్, చింతల పద్మ ప్రభాకర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బానాల శ్రీనివాస్, జీడిపల్లి రవి, నాయకులు చింతల కృష్ణ, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ చెక్కపల్లి పద్మయ్య, ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ బక్కి వెంకటయ్య, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణోత్సవ వేడుకలు

-పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి, రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ కృష్ణమోహన్‌రావు తదితరులు

అన్నోజిగూడలో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి.

కొర్రెముల బాలాజీనగర్‌లో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణోత్సవ వేడుకల్లో పాల్గొని స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు.

ఘట్‌కేసర్ రూరల్, మార్చి 30, ప్రభాతవార్త:

పోచారం మున్సిపల్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవాల వేడుకలు ఘనంగా కన్నుల పండుగగా జరిగాయి. స్వామి వారి కల్యాణోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద గ్రామస్తులు, యువజన సంఘాల ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణోత్సవ వేడుకలు జరిగాయి. నారపల్లిలోని శ్రీసీతారామాంజనేయ స్వామి దేవాలయంలో సీతారాముల కల్యాణోత్సవ వేడుకలు జరిగాయి. యాంనంపేట్‌లోని శ్రీ రంగనాథ స్వామి దేవాలయం ప్రాంగణంలో స్వామి కల్యాణోత్సవాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. పోచారంలో సీతారాముల కల్యాణోత్సవ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. రాజీవ్ గృహకల్పకాలనీలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామి వారి కల్యాణాన్ని స్థానికులు జరిపించారు. మండలంలోని కొర్రెముల పంచాయతీ శ్రీ బాలాజీనగర్‌లో జరిగిన స్వామి వారి కల్యాణోత్సవ వేడుకలకు రాష్ట్ర బీసీ కమిషనర్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులకు నిర్వహకులు అన్నదానం చేశారు. అన్నోజిగూడలో జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని బాలగోని బాల్‌రాజ్ గౌడ్ అన్నదాతగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డితో పాటు మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎన్. రెడ్యా నాయక్, మున్సిపల్ కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, నర్రి ధనలక్ష్మి, ఎస్. సాయి రెడ్డి, మెట్టు బాల్ రెడ్డి, బాలగోని వెంకటేశ్ గౌడ్, నల్లవెల్లి లక్ష్మి, బి. హరిప్రసాద్‌రావు, సుర్వీ రవీందర్ గౌడ్, అబ్బవతి సరిత, సుర్వీ సుధారాణి, మోటుపల్లి పోచమ్మ, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ఎం. సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, నాయకులు బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, అబ్బవతి నర్సింహ, మోటుపల్లి శ్రీనివాస్, మోటూపల్లి పాండు, సుర్వీ శ్రీనివాస్ గౌడ్, అబ్బవతి స్వామి, లక్ష్మణ్ నాయక్, నర్రి కాశీనాథ్, బొక్కా బుచ్చిరెడ్డి, చిన్న నర్సింహులు గౌడ్, బాలగోని సుమన్ గౌడ్, కొంతం శంకర్ రెడ్డి, రాధారపు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర ఆలయానికి 2.51లక్షల విరాళం

-దాత సునీల్‌కుమార్ జైన్‌కు సన్మానం

సదాశివపేట, మార్చి 30, ప్రభాతవార్త: మండలంలోని వెంకటాపూర్ గ్రామ శివారులోని శ్రీ వెంకటేశ్వర ఆలయానికి పద్మావతి దెవలపర్స్ ఎండి సునీల్‌కుమార్ జైన్ గురువారం 2లక్షల 51వేల రూపాయల విరాళాన్ని అందచేశారు. ఆలయానికి చేరుకున్న సునీల్‌కుమార్ జైన్ ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయాభివృద్ధికి తన వంతుగా నగదును విరాళంగా అందచేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ చిల్వేరి వెంకటేశం, ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్,చిరు, నాయకులు కృష్ణ, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా జాతరలో బండ్ల ఊరేగింపు

పాపన్నపేట, మార్చి 30, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన పాపన్నపేటలో శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. జాతర ఉత్సవాలను గ్రామ సర్పంచ్ గురుమూర్తిగౌడ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా దొరువారి బండి సుంకరి కిష్టయ్య బండ్ల ముందు నడువగా పలు సంఘాల బండ్లు అనుసరించాయి. బండ్ల ఊరేగింపు కార్యక్రమాన్ని తిలకించేందుకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకుని తిలకించారు. జాతరలో నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిలు పద్మ వ్యూహం ఏర్పాటు చేశారు.

వినియోగదారులకు పోషకాహారాలను అందించనుంది

శామీర్‌పేట మార్చి30,ప్రభాతవార్త : వేసవి కాలం ఆరంభమవుతున్న నేపథ్యంలో పోషకాహారాలతో పోషణ మరియు హైడ్రేషన్‌ను కలిగి ఉండటం తప్పనిసరి,ఏప్రిల్ 1 నుండి 7 వరకు సూపర్ వేల్యూ డేస్ సమయంలో మీరు అభిమానించే అవసరాలను వేల్యూ ఆఫర్స్‌తో నిల్వ చేయండి మామిడి పండ్లు,పుచ్చకాయలు,ద్రాక్ష పండ్లు మొదలైన తాజా పండ్ల నుండి కూరగాయాలు,గృహ అవసరాలు ఇంకా ఎన్నో వాటిపై 45శాతం వరకు తగ్గింపు మరియు సౌకర్యవంతమైన డెలివరీ ఆప్షన్స్ పొందండి ప్రైమ్ సభ్యులు తమ మొదటి అమేజాన్ ప్రెష్ ఆర్డర్ పై క్యాష్ బ్యాక్ పొందవచ్చని వెల్లడించింది

బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతికి సన్మానం

వర్గల్, మార్చి 30 (ప్రభాతవార్త): మండలకేంద్రంలోని శ్రీవిద్యాసరస్వతీ శనైశ్చరాలయం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతిని గురువారం స్థానిక జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ విద్యాసరస్వతీ ఆలయంకు జాతీయ స్థాయిలో ఫుడ్ సేఫ్టీ గుర్తింపు వచ్చినందుకు గానూ చంద్రశేఖరశర్మ సిద్ధాంతిని ప్రత్యేకంగా కలిసి సన్మానించినట్లు తెలిపారు. రాష్ట్రంలోనే యాదాద్రితో పాటు వర్గల్ మండలకేంద్రంలోని సరస్వతీ ఆలయానికి ఈ గుర్తింపు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిసిసెల్ అధ్యక్షుడు మురళీగౌడ్, బిఆర్ఎస్ నాయకులు రమేష్‌గౌడ్, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేసిన ఎమ్మెల్యే

నాగల్‌గిద్ద, మార్చి 30, ప్రభాతవార్త: మండలంలోని శామనాయక్ తండాకు చెందిన రవీందర్ భార్య లక్ష్మీబాయి చికిత్స కోసం గురువారం నారాయణ ఖేడ్ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేశారు. లక్ష్మీబాయి అనారోగ్యానికి గురవడంతో మెరుగైన చికిత్స అందుకునేలా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి 11వేల రూపాయల ఎల్ఓసిని అందచేశారు. మంలో బిఆర్ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, జ్ఞానేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

చలి వేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

రామచంద్రాపురం, మార్చి 30, ప్రభాతవార్త:

తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని మేఫేయిర్ విల్లాస్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పటాన్‌చెరువు ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ నాయకులు భూపాల్‌రెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు.వేసవికాలంలో బాటసారులకు చలి వేం ద్రాలు ఎంతగానో ఉపకరిస్తాయని, చలి వేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన భూపాల్ రెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా శ్రీరామ నవమి ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, బిఆర్ఎస్ అధ్యక్షులు దేవుందర్‌యాదవ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తలను పట్టించుకోని ఎమ్మెల్యే రఘునంధన్ రావు

దుబ్బాక, మార్చి 30, ప్రభాతవాత్త:

కార్యకర్తలను పట్టించుకోకుండా కేవలం కమిషన్ల కోసం పనిచేస్తుంది ఎమ్మెల్యే రఘునంధన్ రావు అని జిల్లా ఎస్‌సి మోర్చ ప్రధానకార్యదర్శి కూతురు (బొట్టు) నర్సింలు ఆరోపించారు. గురువారం దుబ్బాక మండల పరిధిలో పోతారం గ్రామంలో ఎంపి ప్రభాకర్‌రెడ్డి నివాసంలో అక్బర్‌పేటభూంపల్లి మండల కేంద్రానికి చెందిన జిల్లా ఎస్‌సి మోర్చ ప్రధాన కార్యదర్శి కూతురు నర్సింలు బిజెపి పార్టీకి రాజీనామ చేసి మెదక్ ఎంపి, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో గురువారం చేరడం జరిగింది. ఈ సందర్భంగా కూతురు నర్సింలు మాట్ల

లైబ్రేరియన్ సెక్రెటరీగా కిరణ్ కుమార్ ఎన్నిక

మొయినాబాద్, మార్చి, 30 ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్రనగర్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో మండలంలోని అమ్డాపూర్ గ్రామానికి చెందిన రంగారెడ్డి జిల్లా అడ్వికేట్, కారుకోండ కిరణ్ ను రాజేంద్రనగర్ కోర్టు లైబ్రెరియన్ సెక్రెటరిగా ఏకగ్రీవంగా తీర్మాణించారు, అనంతరం ఎన్నికల అధికారి ద్వారా గురువారం నియామకపత్రాన్ని అందుకున్నారు, ఈ సందర్భంగా అడ్వికేట్ కిరణ్ మాట్లాడుతూ మా అమ్డాపూర్ గ్రామం నుండి నేరు రాజేంద్రనగర్ కోర్టు లైబ్రెరియన్ సెక్రెటరిగా ఎన్నిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు, న్యాయవాదుల సమస్యలను తన వంతు బాధ్యతతో పరిష్కరించడానికి కృషిచేస్తానని అన్నారు, తనకు సెక్రెటరి పదవి రావడానికి సహకరించి మద్దతుగా నిలిచిన సినియర్ న్యాయవాదులకు మరియు తన తోటి న్యాయవాదులకు ప్రత్యేకంగా దన్యవాదాలు తెలిపారు, మొయినాబాద్ మండలం నుండి, మరియు కిరణ్ గ్రామమైన అమ్డాపూర్ గ్రామం నుండి నాయకులు, యువకులు ప్రత్యేకంగా అభినందించారు,

ఉత్తమ అంగన్‌వాడీ టీచర్‌గా స్వరూప

అవార్డు అందుకుంటున్న స్వరూప

శంకర్‌పల్లి, మార్చి 30, ప్రభాతవార్త : ఉత్తమ అంగన్‌వాడీ టీచర్‌గా స్వరూప అవార్డు అందుకున్నారు. శంకర్‌పల్లి గణేష్‌నగర్-2లో పనిచేసే అంగన్‌వాడీ టీచర్ స్వరూప మహిళా దినోత్సవం పురస్కరించుకుని కలెక్టరేట్‌లో అవార్డు అందుకున్నారు. విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి, జడ్పీచైర్‌పర్సన్ అనితారెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, కలెక్టర్ హరీష్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. తన సేవలకు గుర్తింపుగా అవార్డు రావడంపై స్వరూప సంతోషం వ్యక్తం చేశారు.

సంస్కృతి టౌన్‌షిప్‌లో సీతారాముల కల్యాణోత్సవం

సీతారాముల కల్యాణోత్సవ వేడుకల్లో పాల్గొని పూజలు చేసిన చైర్మన్ బి. కొండల్ రెడ్డి, కౌన్సిలర్ బి. హరిప్రసాద్‌రావు తదితరులు.

ఘట్‌కేసర్ రూరల్, మార్చి 30, ప్రభాతవార్త: పోచారం మున్సిపల్ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్ కాలనీలోని శ్రీ గిరి వేంకటేశ్వర స్వామి కల్యాణ మండపంలో గురువారం శ్రీ సీతారాముల కల్యాణోత్సవ వేడుకలు కన్నుల పండుగగా ఘనంగా జరిగాయి. స్వామి వారి కల్యాణోత్సవ వేడుకలను స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ టౌన్‌షిప్ అసోసియేషన్ అధ్యక్షుడు బెజ్జంకి హరిప్రసాద్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, నాయకులు బి. రాజేశ్వర్‌రెడ్డి, కేఎం. రెడ్డి, గోవింద్ నాయక్, జితేందర్ నాయక్, ఫసక్ శశి, మెట్టు నర్సింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహకులు భక్తులకు అన్నదానం చేశారు. మండలంలోని అవుశాపూర్‌లో జరిగిన స్వామి వారి కల్యాణోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరి మశ్చేందర్ రెడ్డి తదితరులు పాల్గొని పూజలు చేశారు. కొర్రెములలో జరిగిన స్వామి వారి కల్యాణోత్సవ వేడుకల్లో సర్పంచ్ వెంకటేశ్ గౌడ్, ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, ఎంపీటీసీ బి. వినోదనాగార్జున, వార్డు సభ్యులు ఎరుకల దుర్గారాజు గౌడ్ తదితరులు పాల్గొని పూజలు చేశారు. కాచవాని సింగారంలో సర్పంచ్ వెంకట్ రెడ్డి తదితరులు శ్రీ సీతారాముల కల్యాణోత్సవ వేడుకల్లో పాల్గొని పూజలు చేశారు.

చేవెళ్ల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ గుండెకి స్టంట్ వెసుకుని ఇంటికి వచ్చారని తెలుసుకుని ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్యంపై ఆరాతీసి చేవెళ్ల ఎంపి గడ్డం రంజీత్‌రెడ్డి, ఎంపిపి మల్గారి విజలయలక్ష్మి, జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ, మల్కాపూర్ ఎంపిటిసి,చేవెళ్ల మండల ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి,సీనియర్ నాయకులు రమణారెడ్డి, మర్పల్లి క్రిష్ణారెడ్డి,పోట్ల దయాకర్, గిరిధర్‌రెడ్డి, తదతరులు చేవెళ్ల – (ప్రభాతవార్త)

భక్తుల దాహార్తి తీర్చుతున్న దాత...

షాద్‌నగర్, మార్చి 30, (ప్రభాతవార్త) : షాద్‌నగర్‌లో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న రాములోరి శోభాయాత్రలో షాద్‌నగర్ పట్టణానికి చెందిన టెస్లా పవర్ ఎస్.వి.ఎస్ ఎంటర్ ప్రైజ్ వ్యాపారవేత్త శ్రీనివాసులు రస్నా తయారు చేయించి భక్తులకు అందిస్తున్నారు. హిందూ వాహిని ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన శ్రీరాముని శోభాయాత్రకు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. వారికి తన వంతు సహాయంగా రస్నా తయారు చేయించి ఇవ్వడం జరిగిందని నిర్వహకులు శ్రీనివాసులు తెలిపారు. శోభాయాత్రలో తనవంతు సహాయ అందించడం చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రముఖులు, భక్తులు దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

కొడంగల్,మార్చి 30ప్రభాతవార్త

కొడంగల్ మున్సిపల్ పరిధిలోని గుడ్లకుంట గ్రామంలో ఓ పెళ్ళికి వెళ్ళిన వ్యక్తి అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు.సంఘటనకు సంబందించి ఎస్సై రవిగౌడ్ కథనం మేరకు..గుండ్లకుంట గ్రామానికి చెందిన కడుగుంట లక్ష్మప్ప వారి పెళ్ళి పనుల నిమిత్తం కొడంగల్ పట్టణంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన గుర్రల వెంకటప్ప బుధవారం రాత్రి వెళ్ళడం జరిగింది.పెళ్ళి పనుల అనంతరం రాత్రి అక్కడే నిద్రించాడు.రాత్రి పడుకున్న వెంకటప్పను ఉదయం నిద్రలేపేందుకు ప్రయత్నించగా ఆయన నిద్రలోనే చనిపోయినట్లు గుర్తించారు.అయితే పెళ్ళి పనులకు వచ్చి వెంకటప్ప చనిపోయినందుకు అనుమానస్పదంగా ఉందని మృతుడి కుమారుడు ప్రకాష్ ఫిర్యాదు చేయడంతో అనుమానస్పద కేసుగా నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చౌదరిగూడలో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

మీర్ఖాన్‌పేట గ్రామంలో జరిగిన సీతారాముల కళ్యాణ వేడుకలు

నందిగామలో సీతారామకల్యాణ మహోత్సవంలో ఎదుర్కోళ్ల దృశ్యం

చెన్నారం గ్రామంలో జరిగిన సీతారామ కల్యాణంలో పాల్గొన్న సర్పంచ్ స్వప్నభాస్కర్ రెడ్డి,తదితరులు

సీతారామ కల్యాణంలో పాల్గొన్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్

సీతారామ కల్యాణంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు దృశ్యం

నల్లవెల్లిలోని శ్రీశ్రీశ్రీ బొగ్గుల గట్టు శ్రీ సీతారామచంద్రస్వామి గుట్ట ఆలయంలో నిర్వహిస్తున్న కల్యాణం

ఊరెళ్ల గ్రామంలో సీతారాముల కళ్యాణ ఉత్సవాలల్లో పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, చేవెళ్ల ఎంపిపి మల్గారి విజలయలక్ష్మి, జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ,వైస్ ఎంపిపి శివప్రసాద్, మల్కాపూర్ ఎంపిటిసి,చేవెళ్ల మండల ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి,సీనియర్ నాయకులు రమణారెడ్డి, మర్పల్లి క్రిష్ణారెడ్డి,పోట్ల దయాకర్, గిరిధర్‌రెడ్డి,చేవర శ్రీదర్‌రెడ్డి,మల్గారి వెంకట్‌రెడ్డి,టీచర్ వాణీసక్కుబాయి తదతరులు చేవెళ్ల – (ప్రభాతవార్త)

శ్రీ సీతారాముల గురించి వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు.

ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

చేవెళ్ల మండల కేంద్రంలో శ్రీరామ నవమిని పురస్కరించుకుని సీతారాముల కళ్యాణ ఉత్సవాలల్లో పాల్గొన్న చేవెళ్ల ఎంపి గడ్డం రంజీత్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, చేవెళ్ల ఎంపిపి మల్గారి విజలయలక్ష్మి, జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ,చేవెళ్ల సర్పంచ్ శైలజ, మల్కాపూర్ ఎంపిటిసి,చేవెళ్ల మండల ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి,సీనియర్ నాయకులు రమణారెడ్డి, మర్పల్లి క్రిష్ణారెడ్డి,పోట్ల దయాకర్, గిరిధర్‌రెడ్డి, తదతరులు చేవెళ్ల – (ప్రభాతవార్త)



ఆమనగల్లులోని మార్కెట్ ఆంజనేయస్వామి ఆలయం వద్ద సీతారాముల కళ్యాణాన్ని జరిపిస్తున్న భక్తులు

కొందుర్గులో హోమం నిర్వహిస్తున్న భక్తులు

పట్టు వస్త్రాలు సమార్పిస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.

అంబరాన్నంటిని శ్రీరామనవమి సంబరాలు

జిల్లెడు చౌదరిగూడ మండలంలో

జిల్లెడు చౌదరిగూడ, మార్చి 30,(ప్రభాతవార్త): శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారాముల కళ్యాణోత్సం పండితుల మంత్రోచ్చరణల మద్య కన్నుల విందుగ జరిగింది. వేదాలు, ఉపనిశత్తులు పెర్కొన్న హిందు సాంప్రాదాయ పెళ్లిల్లకు మూళాధారంగ భావించే శ్రీ సీతారాములోరి కళ్యాణ్యం అంగరంగ వైభవంగ శ్రీరామ నామ కీర్తనల మద్య జరిగింది. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని జాకారం, రావిర్యాల, చౌదరిగూడ, వీరన్న పేట, పద్మారం, చేగిరెడ్డి ఘనాపూర్, గాలిగూడ తదితర గ్రామాల్లో శ్రీ సీతారాముల కళ్యణోత్సవ కార్యక్రమాలను ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని దేవాలయాల్లో సీతారాముల కళ్యాణ కార్యక్రమాలు వైభవంగ జరుపుకున్నారు. సాయంత్రం వేళలలో గ్రామాల్లో నిర్వహించిన శోభయాత్ర అన్నుల విందుగా కనిపించింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, పాల్గొన్నారు.

కందుకూరు మండలంలో

కందుకూరు, మార్చి 30, ప్రభాతవార్త: కందుకూరు మండలంలో శ్రీరామనవమి వేడులకు అంగరంగ వైభవంగా జరిగాయి. గురువారం శ్రీరామనవమి సందర్భంగా మండల పరిదిలోని మీర్ఖాన్‌పేట్, అకులమైలారం, రాచులూరు, తిమ్మాపురం, కొత్తగూడ, లేమూరు, కందుకూరు, బేగరికంచతొ పాటు ఆయా గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని అయా గ్రామాలలోని దేవాలయాలలో ప్రజలు సీతారాముల కళ్యాణ వేడుకలను అంగరంగ వైభవంగా కన్నుల పండుగలా జరుపుకున్నారు. ఉదయన స్వామివారలకు అబిశేకాలు నిర్వహించి మద్యాహ్నం వేదపండితుల మంత్రోచ్చరనల మద్య సీతారాముల కళ్యాణ వేడుకలు జరిగాయి. అయా గ్రామాలలో జరిగిన శ్రీరాముల కళ్యాణ వేడుకలలో స్తానిక జెడ్‌పిటిసి బొక్క జంగారెడ్డి, పాల్గొన్నారు. తిమ్మాపురం గ్రామంలో జరిగిన కళ్యాణ వేడుకలలో కేంద్ర మంత్రి జి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. రాచులూరు గ్రామంలోని కోదండ రామస్వామి దేవాలయంలో అర్జున అవార్డు గ్రహీత వాలీబాల్ అంతర్‌జాతీయ మాజీ క్రీడాకారుడు వెదిరె రవికాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకుని ఆయా దేవాలయాల వద్ద దాతలు అన్నదాన కార్యక్రాలను ఏర్పాటు చేశారు. మీర్ఖాన్‌పేట గ్రామంలో దాతలు బిల్లకంటి చంద్రశేఖర్‌రెడ్డి, గుడ్లపల్లి ప్రవీన్‌రెడ్డి సహకారంతో 18 ఫీట్ల ఎత్తు గల 5 అంతస్తుల నూతన రథాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అందులో బాగంగా గురువారం కళ్యాణ వేడుకలు జరుగగా, శుక్రవారం శ్రీరామపట్టాబిశేఖం, శనివారం తెల్లవారు ప్రాతఖాల సమయంలో రథం ఉరేగింపు ఉంటుందని నిర్వహకులు తెలిపారు. సాయంత్రం హరికథా కాలక్షేపం ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు.

నందిగామ మండలంలో

నందిగామ మార్చి30,ప్రభాతవార్త : ఎన్నికష్టాలు ఎదురైనా తాను నమ్మిన సత్యశీలత,ధర్మనిరతిని ఆదరించి చూపిన శ్రీరాముని జీవితం స్ఫూర్తిదాయకమని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ అన్నారు.గురువారం నందిగామ మండల కేంద్రంలో ఉన్న శ్రీ శివ రామాంజనేయ స్వామి దేవాలయంలో సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన శ్రీ సీతారామ కల్యాణోత్సవంలో పాల్గొన్ని స్వామివారి కృపకు పాత్రులైయ్యారు.కుటుంబ విలువలు క్షీణిస్తున్న వర్తమాన కాలంలో సీతారాముల ఆశయాలను,విలువలను అన్వయించుకొని ఆదర్శవంతమైన కుటుంబ జీవనాన్ని కొనసాగించేందుకు శ్రీరామనవమి పండుగ ఒక ప్రత్యేక నిదర్శనమన్నారు.శ్రీ సీతరామచంద్రస్వామి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుభిక్షంగా వర్ధల్లాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేలా దీవించమని భగవంతుని వెడుకున్నారు.నందిగామలో జరిగిన కల్యాణోత్సవంలో మాజీ సర్పంచ్ ఎదిరే వెంకటయ్య గౌడ్,అన్నదానం నిర్వహించారు. అంతకు ముందు జరిగిన సీతారాముల కళ్యాణం కనుల పండువగా సాగింది.ఈ వేడుకల్లో ఎఎంసి మాజీ చైర్మన్ నారాయణ రెడ్డి,ఎంపిటిసిలు కొమ్ముకృష్ణ,చంద్రాపాల్ రెడ్డి,బిజెపి జిల్లా కార్యదర్శి దేపల్లే అశోక్ గౌడ్,టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు జిల్లెల బాల్ రెడ్డి వార్డు సభ్యులు బి.శ్రీనివాస్ రెడ్డి, ఈశ్వర్ యాదవ్,గ్రామస్థులు,సోమ రాజయ్య,చించోటి కృష్ణా గౌడ్,బి.కృష్ణ,కుందారం వెంకట్ రెడ్డి,తుప్పుడు కిష్టయ్య,కొమ్ము వెంకటయ్య,ఎదిరే శ్రీధర్ గౌడ్,పాల్గొన్నారు.

తలకొండపల్లి మండలంలో

తలకొండపల్లి మార్చి30,ప్రభాతవార్త : తలకొండపల్లి మండలంలో కేంద్రంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు.జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ,గ్రామ సర్పంచ్ లలిత జ్యోతయ్య తలంబ్రాలతో పాల్గొని కళ్యాణోత్సవాన్ని జరిపించారు.గట్టుఇప్పలపల్లి గ్రామంలో సర్పంచ్ జోలం జయమ్మ వెంకటయ్య ,మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,రేణురెడ్డి,డేవిడ్,చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కల్యాణోత్సవం జరిపించారు.

జంగారెడ్డిపల్లిలో : మండల పరిధిలోని జంగారెడ్డి పల్లి గ్రామంలో రాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు.తలకొండపల్లి ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ ,గ్రామ సర్పంచ్ వరలక్ష్మి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో దేవాలయానికి తలంబ్రాలుతో పాల్గొని కళ్యాణ ఉత్సవాన్ని జరిపించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.చుక్కాపూర్ గ్రామంలో ఎంపిటిసి వందన శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ దాసరి కృష్ణమ్మల ఆధ్వర్యంలో కళ్యాణోత్సవం నిర్వహించారు.మెదక్‌పల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద సీతారాముల కళ్యాణోత్సవాన్ని సర్పంచ్ ధరణి శివశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిపించారు.రాంపూర్ గ్రామంలో సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణోత్సవం జరిపించారు.చెన్నారం గ్రామంలో సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి,ఉప సర్పంచ్ వరలక్ష్మి రామాంజనేయులు, ఆధ్వర్యంలో స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద సీతారాముల కళ్యాణం నిర్వహించి అన్నదానం చేశారు.చీపునుంతల గ్రామంలో సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుజ్జుల మహేష్,టిఆర్ఎస్ నాయకులు బాల కుమార్,నరోత్తం రెడ్డిలు ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఆయా గ్రామాల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.సందర్భంగా గ్రామ ప్రజలకు మంచి జరగాలని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని సీతారాములవారికి మొక్కుకున్నారు.

యాచారం మండలంలో

యాచారం, మార్చి 30 ప్రభాతవార్త : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సీతారాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో గురువారం నిర్వహించారు. మండల పరిధిలోని నల్లవెల్లి బొగ్గులగుట్ట సీతారామాంజనేయస్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ గండికోట యాదయ్య, సర్పంచ్ దేరంగుల రాజు దంపతులు, నందివనపర్తిలోని ఓంకారేశ్వర ఆల యంలో సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ రవీందర్‌రెడ్డి, బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్‌రెడ్డి, మొండి గౌరెల్లిలో సర్పంచ్ బండమీది కృష్ణ, ఎంపిటిసి తాండ్ర లక్ష్మమ్మ, కుర్మిద్ద గ్రామంలోని సత్యనారాయణస్వామి ఆలయంలో సర్పంచ్ బందే రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణాన్ని వైభవోపేతంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు. నజ్దిక్ సింగారంలో సీతారామాంజనేయ స్వామి ఆలయంలో సర్పంచ్ అరుణమ్మ పాండురంగారెడ్డి, తాడిపర్తి, మేడిపల్లి సర్పంచ్ చిగురింత శ్రీనివాస్‌రెడ్డి, తక్కలపల్లి, కొత్తపల్లి, తక్కలపల్లి తండా ఆయా గ్రామాల్లో సీతారాముల కళ్యానం అంగరంగ వైభవంగా జరిపించారు. గ్రామాల్లోని కళ్యాణ వేదిక వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నల్లవెల్లి శ్రీశ్రీశ్రీ బొగ్గుల గట్టు శ్రీ సీతారామచంద్రస్వామి గుట్ట దేవాలయంలో

మండలంలోని నల్లవెల్లి శ్రీశ్రీశ్రీ బొగ్గుల గట్టు శ్రీ సీతారామ చంద్రస్వామి గుట్టపైన రాములోరి కళ్యాణం గురువారం అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చి కళ్యాణోత్సవాన్ని కన్నులవిందుగా తిలకించారు. ఆలయ అర్చకులు ఎంతో నిష్టతో కళ్యాణోత్సవాన్ని జరిపించారు. భక్తులు తలంటు స్నానాలను ఆచరించి ఆలయానికి వెళ్లి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. కోరిన కోరికలు తీరాలని శ్రీరాముడిని వేడుకున్నారు. శ్రీరామనవమి ప్రాధాన్యతను ఆలయ అర్చకులు భక్తులకు వివరించారు. భక్తులు తరలివచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ గండికోట యాదయ్య, సర్పంచ్ దేరంగుల రాజు, ఎంపిటిసి ఈదుల కంటి లక్ష్మీపతి, మాజీ సర్పంచ్ జిల్లా శోభారాములు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్, సీఐ లింగయ్య, ఎస్ఐ గోపాల్, ఓరుగంటి యాదయ్యగౌడ్, పాలకూర్ల లక్ష్మీపతి, కాసాని రవిగౌడ్, దేవాలయ కమిటీ డైరెక్టరుల సత్యనారాయణ, మోహన్, యాదయ్య, ఉపసర్పంచ్ వినోద్, బుచ్చిరెడ్డి, కిషన్, ఉడుతల జంగయ్య, కానమోని సత్తయ్య, జంగయ్య, కొండలు, శిరమోని శేఖర్, ఐలయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ కారింగు యాదయ్య, శంకర్‌నాయక్, సుధాకర్, రాజు, మహేష్, సురేష్, నల్లవెల్లి, మాల్, కిషన్‌పల్లి, తమ్మలోనిగూడ గ్రామాల ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌లో

షాద్‌నగర్, మార్చి 30, (ప్రభాతవార్త) : శ్రీ రామ... జయ రామ... జయ జయ రామ... నామంతో షాద్‌నగర్ నియోజకవర్గం మారుమ్రోగింది. నియోజకవర్గంలోని వివిధ దేవాలయాల్లో శ్రీ సీతారాములు కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం శ్రీరామ నవమిని పురస్కరించుకొని నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల మధ్య ఎంతోవైభవంగా నిర్వహించారు. షాద్‌నగర్ పట్టణంలోని జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఆధ్వర్యంలో శ్రీ సీతారాములు కళ్యాణ వేడుకలను ఘనంగా ఏర్పాటు చేశారు. సీతా రాములు కళ్యాణానికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పి.శంకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీవర్ధన్‌రెడ్డి, అందెబాబయ్య, జడ్పీటీసీ వెంకట్‌రాంరెడిడ, వి.హెచ్‌పి నేత బందారు రమేష్,, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చెంది తిరుపతిరెడ్డిలు హాజరయ్యారు. అదేవిధంగా పట్టణంలోని శ్రీ శివమారుతి గీతా అయ్యప్ప స్వామి దేవాలయంలో, 22 వార్డు కౌన్సిలర్ నడికూడ సరితాయాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో, 7వ వార్డులో కౌన్సిలర్ ఈశ్వర్‌రాజు ఆధ్వర్యంలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతారాములు కళ్యాణ మహోత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుంచే భక్తులు ఆలయాలకు తరలి వెళ్లారు. సీతారాముల విగ్రహాలను పల్లకీలో ఊరేగింపుగా సాగించి అనంతరం ఏర్పాటు చేసిన కళ్యాణ పీఠంపై ఉత్సవమూర్తులను ఉంచి రామయ్య గుణగణాలు, సీతమ్మ అణకువ, అందచందాలను వర్ణిస్తూ వేద పండితు మంత్రోచ్చారణల మధ్య సీతారాములు కళ్యాణం ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారాముల కళ్యాణాని తీలకించిన భక్తులు కరతలధ్వనులతో, శ్రీ రామ... జయ రామ... అంటూ భక్తిలో మునిగిపోయారు. జానంపేట వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన సీతారాముల కళ్యాణోత్సవంలో భక్తులు మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు రాముని గుణగణాలను, సీతమ్మవారి అణకువ, అందచందాలను వివరించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, మాజీ ఛైర్మన్ విశ్వం, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్లు నారాయణరెడ్డి, అంజయ్య యాదవ్, మాజీ ఎంపీపీ చల్ల వెంకటేశ్వర్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శంకర్‌పల్లిలో

శంకర్‌పల్లి, మార్చి 30, ప్రభాతవార్త : శంకర్‌పల్లిలోని శ్రీరామ మందిరం దేవాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. గురువారం రోజున నిర్వహించిన సీతారాముల కళ్యాణమహోత్సవంలో పురప్రముఖులు, ప్రజలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు. పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మిప్రవీణ్‌కుమార్, జడ్పీటీసీ గోవింద మ్మగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ శ్వేతపాండురంగారెడ్డి, లక్ష్మమ్మ రాంరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

చిన్నశంకర్‌పల్లి గ్రామంలో

ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని చేవెళ్ల నియోజకవర్గం పీసీసీ సభ్యులు రాచమల్ల సిద్ధేశ్ వర్ అన్నారు. గురువారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని చిన్నశంకర్‌పల్లి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా రాజరాజేశ్వరి ఆలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఉత్సవాలు గ్రామాల్లో ప్రజలను మమ్మేకం చేస్తాయన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను అలవర్చుకుంటే మనస్సుకు సంతోషంగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు మహేష్‌రెడ్డి, బల్వంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఆమనగల్లు మండలంలో

ఆమనగల్లు, మార్చి30, ప్రభాతవార్త: ఆమనగల్లు మండలంలో గురువారం శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. సీతారాముల కళ్యాణం చూతమురారండ

ఆంజనేస్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక

ఈంజనేయస్వామీ ఆలయ నూతన కమిటీ సభ్యులు

**బొంరాస్‌పేట్,మార్చి30,ప్రభాతవార్త ఃఃః